


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 5 నవంబరు 2024


## ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యంపై
# నూతన పాలసీని అమలు చేస్తున్నాం



- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- నర్సాపూర్ లో త్వరలో ఐసీయూ, ఎన్ డి సి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు
- ఐదు బెడ్లతో డయాలసిస్ కేంద్రం సేవలందిస్తుంది

మిగతా 4లో

## ఎమ్మెల్యే ని కలిసిన జాయింట్ కలెక్టర్



మిగతా 4లో

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ



మిగతా 8లో

## డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం




పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలి

: జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

మిగతా 4లో

## నారాయణ కాలేజీలో
# విద్యార్థిని ఆత్మహత్య




మిగతా 8లో

# సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో
## గ్రంథాలయాల పాత్ర కీలకం



- ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం. - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

: రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్

మిగతా 4లో

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**- పేదలను ప్రభుత్వ విద్యకు దూరం చేసిన కేసీఆర్ - కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి**

**- డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో 7,65,700 మంది విద్యార్థులకు ప్రయోజనం : డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ విద్యారంగాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయగా, గురుకుల, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు కనీసం కాస్మోటిక్ చార్జీలు కెసిఆర్ పెంచలేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి గజ్వేల్ లోని బాలికల హాస్టల్లో (హబ్) రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతో సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడంతో పేద విద్యార్థుల నుండి హర్షం వ్యక్తం అవుతున్నట్లు స్పష్టం చేశారు. కాగా డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో ఆదివారం గజ్వేల్ లోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేయడంతో పాటు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతానికి భిన్నంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేయగా, జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్ రావు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 7,65, 700 ప్రయోజనం కలిగిందని, ఈ జీవో విడుదల చేయడంతో పాటు వెంటనే వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో పేద విద్యార్థుల నుండి సంతోషం వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. కాగా డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు 7వ తరగతి వరకు రూ 950 నుండి రూ.1330కి పెంచినట్లు తెలిపారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు డైట్ ఛార్జీలను రూ 1,500 నుంచి రూ.2,100కు పెంచినట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను



రూ.175కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం నిర్ణయం తీసుకుందని అన్నారు. 8 నుంచి 10వ తరగతి వరకు కాస్మోటిక్ ఛార్జీలలను రూ.75 నుంచి రూ.275కి పెంచారు. వేద విద్యార్థుల తరుపున ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ వార్డెన్స్ లక్ష్మి స్వప్న జగదేపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి వహీద్ యాదయ్య మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు ఎంసెట్ రాజు నాయకులు సికిందర్ రెడ్డి నక్క రాములు జహీర్ సుభాష్ చంద్రబోస్ నగునూరి సత్యనారాయణ శివారెడ్డి అజ్జర్ రమేష్ గౌడ్ శివులు కొడకల బాలు డప్పు గణేష్ దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

## ముఖ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి



గజ్వేల్ మేజర్ న్యూస్: పశువుల్లో...గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ముఖ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కొడకండ్లలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసే కార్యక్రమాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. గాలికుంటు వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే క్రమంలో ప్రభుత్వం అవగాహన పరుస్తూ ఉచితంగా నివారణ టీకా కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. నెల రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుండగా, గాలికుంటు వ్యాధి %రాజ్ఞ్రబం% అనే వైరస్ తో వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాధి ఒక పశువు నుండి మరొక పశువుకు గాలి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులకు నోటిలో, గిట్టల మధ్య పుండ్లు కావడంతో పశువు బలహీనపడి మేత మేయక పోవడం, పాల దిగుబడి, ప్రత్యుత్పత్తి తగ్గడం, గర్భస్రావం కావడం, ఎద్దులలో పనిచేసే సామ-ర్థ్యం తగ్గడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాధికి పూర్తి చికిత్స లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా ప్రతి 6 నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు క్రమం తప్పకుండా పశువులకు వేయించాలని వివరించారు. కాగా కొడకండ్లలో 159 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసినట్లు గజ్వేల్ పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. గాలికుంటు టీకా కార్యక్రమంలో సింగాటం పశు వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మీ సేవలందించగా, సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కొండల్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, విఎల్ఓ సంజీవ్, కిరణ్, శంకర్, గోపాలమిత్ర క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేదాలు వల్లిస్తున్న హరీష్ రావు వ్యాఖ్యలతో నత్త కూడా నవ్వుతోంది

**- మామ కెసిఆర్ చేసిన తప్పులు, పాపాలను కాంగ్రెస్ కు అంటగట్టడం సిగ్గుచేటు - గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ మేజర్ న్యూస్:- 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన పాపాలన్నింటిని హరీష్ రావు కాంగ్రెస్ కు అంట గడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. సోమవారం ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ మామ కెసిఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నించని ఆయన ప్రస్తుతం ఆ తప్పులన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి పై వేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో సర్పంచులు సొంత డబ్బు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేయగా, ఆ మంచి పనులను టిఆర్ఎస్ ఖాతాలో వేసుకున్నప్పటికీ నిధులు మాత్రం మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. అప్పుల పాలై కొంతమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ సర్పంచుల బిల్లులు కెసిఆర్ చెల్లించలేదని, ఈ విషయం తాజా మాజీ సర్పంచులకు తెలియంది కాదని అన్నారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని కెసిఆర్ తన హయాంలో టీచర్ల పదవీకాలం పెంచగా, ప్రస్తుతం వారు ఒక్కొక్కరుగా పదవి విరమణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ పాపం కూడా తమపై వెయ్యడం ద్వారా నత్త కూడా నవ్వుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానా దోచుకున్న కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత పెద్దపెద్ద ఫా%శీ% హౌజ్ లు కట్టుకోగా, ఉద్యమ కాలంలో డొక్కు స్కూటర్, ప్లాస్టిక్ చెప్పులతో తిరిగిన హరీష్ రావు తన భార్య శ్రీనిజ పేరిట పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ ఘనకార్యంతో రాష్ట్ర%శీ% అప్పుల పాలు కాగా, ప్రస్తుతం ఆ అప్పులు తీర్చడానికే మళ్లీ అప్పులు చేయడం, రాష్ట్ర ఆదాయం వెచ్చించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. తమ తప్పిదాలు ఇతరులపై నెట్టకుండా ఆత్మ విమర్శ చేసుకోవాలని, తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల ఫలితంగా ప్రజలు బుద్ధి చెప్పినట్లు ఇప్పటికైనా గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. అవసరమున్న ప్రతిచోట ధాన్యం, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పేకాట స్థావరం పై దాడులు

## ఆరుగురు అరెస్ట్



బెజ్జంకి,సూర్యన్యూస్: పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించిన సంఘటన బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ శివారులో కొందరు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు బెజ్జంకి పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేశామని ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3690 నగదు ఆరు సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

# ఓటు హక్కును బాధ్యతగా భావించాలి

## యువజన సంఘం నాయకుడు తూముల రమేష్ యాదవ్



బెజ్జంకి,సూర్యన్యూస్: పట్టభద్రులైన యువత ఓటు హక్కును బాధ్యతగా భావించి ఓటు నమోదు చేసుకోవాలని యువజన సంఘం నాయకులు తూముల రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి అదిలాబాద్,కరీంనగర్,మెదక్, నిజామాబాద్ జిల్లాలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు నమోదుపై య-వతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రమేష్ యాదవ్ సోమవారం తెలిపారు. 2021 నవంబర్ లో పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువజన నాయకులు రవి కుమార్,సాన వేణు పటేల్, మహేష్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసిన తాసిల్దార్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని వావిలాల,సోలక్పల్లి, ఊట్ల,జిన్నారం గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ బిక్షపతి సోమవారం ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పరిశీలించారు. కొత్త మిషన్ల ద్వారానే వరి ధాన్యాన్ని సేకరించాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా త్వరితగతిన కొనుగోళ్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వారంలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో అభివృద్ధి పనులపై ఆరా



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక నాయకులు బాచుపల్లి జైపాల్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్కు సూచించారు. సకాలంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను కోరారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్ రెడ్డి, కాంట్రాక్టర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సెన్సార్లపై అవగాహన ఏర్పరచుకోవాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ ఏజీ కృష్ణకాంత్



పటాన్ చెరు మేజర్ న్యూస్..ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో సెన్సార్లు పోషించే కీలక పాత్రపై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఏఎంఎస్ సెమీకండక్టర్స్-లో అనలాగ్ మిక్స్-డ్-సిగ్నల్ పరిశోధన-అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఏ.జీ.కృష్ణకాంత్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటిగ్రేటెడ్ సీఎంవోస్, సెన్సార్ ఇంటర్-ఫేస్ సర్క్యూట్లు' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఖచ్చితమైన సెన్సార్ ఇంటర్-ఫేస్-ల కోసం డిజైన్ ట్రేడ్-ఆఫ్లు, సమర్థవంతమైన సెన్సార్ సర్క్యూట్-లను రూపొందించడానికి లోతైన పరిశోధనలు అవసరమని డాక్టర్ కృష్ణకాంత్ చెప్పారు. పారిశ్రామిక విప్లవం 4.0లో సెన్సార్లు కీలక భూమిక పోషిస్తున్నాయని, కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ రంగం ఈ సెన్సార్ల ద్వారా రూపొందించిన డేటాపై ప్రాథమికంగా ఆధారపడుతుందని ఆయన నొక్కి చెప్పారు. అనలాగ్ సిగ్నల్స్ ద్వారా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరిస్తూ, ఈ సిగ్నల్-లను, వాటి సమగ్రతను కాపాడుకోవడానికి వెంటనే డిజిటల్ ఫార్మాట్-లలోకి మార్చడం అత్యావశ్యకమని కృష్ణకాంత్ స్పష్టీకరించారు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ఏదీ సంపూర్ణంగా ఉండదని, వాటి వైవిధ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ నెట్-వర్క్ ప్రక్రియలలో సర్క్యూట్ పటిష్టతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ అధ్యాపకుడు డాక్టర్



ఎం.ప్రశాంతరెడ్డి సమన్వయం చేశారు. తొలుత, అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఉపన్యాసానంతరం ప్రశ్నలకు అడగమని విద్యార్థులను ప్రోత్సహించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ వైఖరి -మారకుంటే జాతీయ -రహదారులపై -రైతులు పండించిన -ధాన్యంతో రాస్తారో -చేస్తామని -ప్రభుత్వాన్ని -డిమాండ్ చేశారు**

**మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో సోమవారం ప్రతాప్ రెడ్డి పర్యటించారు. ఇటీవల మరణించిన వద్దే రాజు కుటుంబాన్ని అలాగే ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూరి గుడిసె దగ్ధమైన ఎర్ర భూదమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆసనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి మారకుంటే జాతీయ రహదారులపై రైతులు పండించిన ధాన్యంతో రాస్తారో ఒక చేస్తామని ప్రతాపరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ గోపి నాయక్, నాయకులు చంద్రం, స్వామి, బాబు, సత్యం, జిన్నే రాజు, పరమేశ్వర్, కృష్ణ, యాదగిరి, సాయిలు, జముల నాయక్, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

## సంతోషం వ్యక్తం చేసిన మఃఖండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్



కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల సుహాసిన్ రెడ్డి గారి ప్రమాణ స్వీకారానికి భారీగా తలారి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి . ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానించి సుహాసిని రెడ్డి కి చిరు జ్ఞాపక బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం రెడ్డి గౌడ సంఘం అధ్యక్షుడు గజినీ వెంకట గౌడ్. ఎస్ఎస్సి జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్. కొల్చారం మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం. కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ అచ్చన్నపల్లి శ్రీరాములు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి నాగరాణి నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం గౌడ్ సత్యనారాయణ. పహాస్ నాగభూషణం గౌడ్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ జనార్ధన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పెద్ద శ్రీశైలం. నరేష్ నరస గౌడ్ కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఫామ్ హౌస్ లో పేకాట

## ఏడుగురు అరెస్ట్

**-ఒక లక్ష 75 వేల నగదు -8 సెల్ ఫోన్లు -3 మూడు కార్లు -పోలీసులు సాధనం**

**తూప్రాన్ సిఐ రంగ కృష్ణ**




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ సర్కిల్ పరిధిలోని శివంపేట మండలం శభాష్ పల్లి శివార్లో హనుమంత రెడ్డి కి చెందిన ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం ఆదివారం రాత్రి శభాష్ పల్లి శివారులో తూప్రాన్ సిఐ ఫామ్ హౌస్ దాడి చేయగా వివరాల ప్రకారం ఏడుగురిని



అదుపులోకి వారి దగ్గర నుండి నగతు ఒక లక్ష 75000, 3 కార్లు, 8 సెల్ ఫోన్లు సాధినం చేసుకున్నట్లు సిఐ రంగ కృష్ణ,తెలిపారు, తూప్రాన్ సిఐ పాటు ఎస్ఐ శివానందం, శివంపేట ఇన్చార్జి ఎస్సై రాజు, సిబ్బంది పాల్గొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు పేర్కొన్నారు, ఇలాంటి ఆటల వల్ల జీవితాలు నాశనం అవుతాయని, ఈ ఆటలపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

# స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీలో మూడో స్థానంలో నిలిచిన శ్లోకాస్ శ్రీవాణి విద్యార్థి

**- అభినందించిన అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**విద్యార్థికి నగదు బహుమానం అందజేసిన టిఎన్జీఎస్ జిల్లా నాయకులు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్లోకాస్ శ్రీవాణి హై స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అబ్దుర్ రహిమాన్ సిద్ధిఖ్ హైదరాబాదులో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ ను, అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. ఇలాంటి పోటీల్లో రాష్ట్ర దేశస్థాయిలో మరింత ప్రతిభ కనబరిచి మంచి పేరు గావించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిస్తున్నానని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి జావిద్ అలీ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో




తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ గెలవడం జిల్లాకే ఎంతో గర్వకారణం అని ఇప్పటివరకు స్విమ్మింగ్ లో సంగారెడ్డి జిల్లా నుండి ఏ ఒక్కరు కూడా పోటీలో నిగ్గలేదని రానున్న రోజుల్లో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ రాష్ట్రస్థాయి దేశస్థాయిలో మరింత కృషిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరుకుంటున్నామని అందుకు విద్యార్థిని అభినందిస్తూ టీఎన్జీవోస్ పక్షాన అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడిని అదిగమొంచడానికి క్రీడలు అత్యంత అవసరమని క్రీడల్లో ముందుకు రాణించేందుకు పాఠశాల తరఫున విద్యార్థులకు పూర్తి మద్దతు ఉంటుందని ప్రిన్సిపల్ హసన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ, డివైస్ ఓ కాసిం బేగ్, టిఎన్జిఓఎస్ కార్యదర్శి బి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం హర్షనీయం

## బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్



గజ్వేల్ మేజర్ న్యూస్ : హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు పట్ల బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా బీసీ జిల్లా ఆఫీసులో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, బిసి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల 50 వేల మంది విద్యార్థులు ఈ పెంపుదల ప్రయోజనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అకారం రాజు యాదవ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు కొమ్ము రాజు, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, తిరుపతి, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యంపై

# నూతన పాలసీని అమలు చేస్తున్నాం

**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ - నర్సాపూర్ లో త్వరలో ఐసీయూ, ఎన్ డి సి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు - ఐదు బెడ్లతో డయాలసిస్ కేంద్రం సేవలందిస్తుంది**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ. 50.00 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనీ, ప్రారంభించారు.నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుందిఏరియా హాస్పిటల్, నర్సాపూర్ - 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవంనర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో, 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం రోగులు: 22 మంది రోగులునర్సాపూర్-7, కౌడిపల్లి-5, కుల్చారం మండలం - 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు వారానికి 3 సార్లు : 14 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లుగా వివరించారు.ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి,



సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖ లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు. మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ, కార్యక్రమంలో పాల్గొన్న, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అనంతరం కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం

**- పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలి : జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.**



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు.నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 40 కిట్లను సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పోర్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి. డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యం మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం.అలాగే పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంత మంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవ-యవాలు దెబ్బతింటాయని అన్నారు.

# ఏ సమస్య అయినా ఎర్రజెండా ముందు ఉంటుంది

## జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

కొండపాక మేజర్ న్యూస్ : జిల్లాలో కానీ రాష్ట్రంలో కానీ సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం పార్టీ ఎర్రజెండా ద్వారానే పూర్తి అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ శాఖ మహాసభ సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రజా సమస్యల పరిష్కరించకుండా వారు వారి కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడం తప్ప పేదల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేరని ఆడమనిపడ్డారు కొన్ని సంవత్సరాల నుండి ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు ఎదురు చూసి ఆత్మహత్యల పాల్పడుతున్నారు తప్ప ఎక్కడి సమస్యలు అక్కడే పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు న్యాయం జరిగేలా సమస్యలు పరిష్కరించే విధంగా పనులు చేపట్టాలని లేనిచో ప్రజలతో సంఘటితమై సిపిఎం నిర్వహించే పోరాటాల ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ముందుండి పోరాడుతామని వారు తెలిపారు గ్రామాలలో ఉన్న ఇండ్ల స్థలాలు అనేక కుటుంబాలకు రేషన్ కార్డు లేక అర్హులైన పేదలకు పెన్షన్ రాకపోవడంతో చదువుకున్న యువత కు ఉద్యోగ ఉద్యోగాలు రాక దిక్కుతోచని పరిస్థితులలో తప్పుదారి పడుతున్నారని ఇలాంటి ప్రభుత్వంలో భవిష్యత్తు ఏమిటని భారత ప్రశ్నించారు గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అదే తిరువూరు అవలంబిస్తుందని వారు అన్నారు మండలంలో చాలా చెరువులకు సాగునీటి కాలువలు ఇవ్వాలి వెంటనే కాలువల ద్వారా చెరువులను నింపి రైతులకు సాగునీ రద్దు చేయాలని మండలంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తి చేయాలని అన్నారు



అనంతరం అంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా ఆటో జి రవీంద్ర చారి సోషల్ మీడియా ఇన్చార్జిగా సురేందర్ ను ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ మండల కమిటీ కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య హమాలి సంఘం నాయకులు నర్సింగరావు కొమురయ్య కనకయ్య సత్తయ్య నరసింహులు ఐలయ్య బాలయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ ఐలయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన జాయింట్ కలెక్టర్



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్: మెదక్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ మెంచ్ నగేష్ సోమవారం మెదక్ లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ను కలిశారు ఎమ్మెల్యేకు జాయింట్ కలెక్టర్ నగేష్ మొక్కను అందజేశారు జిల్లా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జిసి నీ కోరారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు

## స్టేట్ బ్యాంక్ చైర్మన్ శ్రీనివాస్



కొండపాక మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం భల్లు నాయక్ తండాకు చెందిన లావుడ్య లక్ష్మి రమేష్ దంపతులకు జన్మించిన దేవి కి ఎంబిబిఎస్ లో ఉన్నత ర్యాంకు సాధించిందన్నారు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదు-రవుతున్న నేపథ్యంలో, చదువుకు పేదరికం అడ్డు కాదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వారి కుటుంబానికి అండగా నిలిచి వారి ఆదేశానుసారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూ. 7,50,000 లోను మంజూరు చేశారు. ఆమె మంచి ఉన్నత స్థాయికి ఎదిగి వారి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని డాక్టర్ అయిన తర్వాత వారి సేవలు పేదలకు ఎంతో ఉపయోగ వాడే విధంగా చూడాలని ఆయన సూచించారు.

# సత్వరమే సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 46 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆట వస్తువులు అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలకు నగరానికి చెందిన బెస్ట్ రన్నర్ ఎన్జీవో సంస్థ ప్రతినిధులు విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులను స్వచ్ఛందంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధులకు పాఠశాల హెచ్ఎం అంజయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం

**- ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం. - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**: రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్**



మెదక్ గ్రంథాలయ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డి గారిని ప్రమాణ స్వీకారం చేయించారు.సోమవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో కలిసి తో కలిసి మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా గ్రంథాలయ చైర్మన్గా చిలుముల సుహాసిని రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు.పుష్పగుచ్చాలతో శాలువాలతో మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసిని రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసిని రెడ్డి వారికి మంత్రివర్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనని చెప్పారు.మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు ప్రతి వ్యక్తి అమ్మాయిలే గాని అబ్బాయిలు గాని, జీవితంలో మిమ్మల్ని ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్ఫోన్లకు బానిసలు అయ్యి పుస్తకాలు చదివేవారు కనపడటం లేదని, ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యానని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటున్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావన నాలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందని చెప్పారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ పుత్రుడు కావాలనదే నా తపన అని లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలి అని అన్నారు.రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే నా భవిష్యత్తు నా కుటుంబం నా పిల్లల భవిష్యత్తు రాబోవు ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతి లో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు. అలాంటి మార్పుకు పునాది పుస్తకం అని చెప్పారు. సి ఎస్ ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మన లైఫ్ లైబ్రరీలో చదువుకోవడానికి ఉంచుతున్నామన్నారు మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మనపిల్లలకుతెలియపరచాలన్నారు ఐదు శాతం లిటరసీ అంటే ఏ పరిస్థితుల్లో ఉన్నాం అనే విషయాన్ని కొస్తే, ఈ అంశంలోమార్పు సత్తరించుకోవాలన్నారు.ధర్మం, న్యాయం, తిరుగుబాటు చేసే శక్తి ఉండే



మనలో ఆనాటి రాచరిక వ్యవస్థ ఏ రాజైన ఎవరైనా ప్రజాస్వామ్య ప్రజలను గొంతు నొక్కే పరిస్థితి చేస్తే కచ్చితంగా సమాజంలో తిరుగుబాటు బయటికి వస్తుంది అని చెప్పారు. లైబ్రరీ మూమెంట్ జర్నలిస్టు ప్రధాన పాత్ర పోషించారు అని అన్నారు. 77 స్వతంత్ర ఉద్యమంలో మన తెలంగాణ ఉద్యమం ప్రాంత ప్రీతి, భాషా ప్రీతి, దేశ ప్రీతి సిద్ధాంత రూపంలో మార్చుకుని సమాజాన్ని ముందుకు నడిపించేది 10% ధర్మాన్ని 10% విప్లవాన్ని 10% తిరుగుబాటుతనాన్ని సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర కూడా 10%. ప్రస్తుత సమాజంలో 10% అనేది తగ్గుతుందని ఆందోళన ఎందుకంటే మనలో స్వార్థం పెరుగుతుంది సమాజంలో అవసరాలు మారుతున్న ఆలోచన విధానం సమాజ మార్పులు భావజాలాలు సభవాన్ని సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్రచ్చను స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారని చెప్పారు.గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శాసనసభ్యులు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బందారంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండపాక మేజర్ న్యూస్.... మండల పరిధిలోని బందారం గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతుల పండించిన పంటను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్దనే విక్రయించాలని అన్నారు రైతుల విక్రయించిన మూడు రోజులలో వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు దళారులకు రైతులు వారి ధాన్యము అమ్మి మోసపోవద్దు అని సూచించారు



ఈ కార్యక్రమంలో గంగాధర్ వెంకటేష్ రాజు నరేష్ సురేందర్ రెడ్డి నరేష్ గౌడ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 46 ఫిర్యాదులు - సమస్యలపై

**అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు ఆదేశాలు.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం ప్రజావాణి ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజా రాణి ,లకు విన్నవించారు . తమ సమస్యల పై తక్షణ పరిష్కారాలు చూపాలని అర్జీలు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు హాజరైయ్యారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు . తమ సమస్యలను వివరంగా వినిపించిన ప్రతి ఫిర్యాదుదారుని, వారి అర్జీలను ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఫిర్యాదులు ఆన్లైన్ లో నమోదు చేయడం, వాటిని పర్యవేక్షించడం , సకాలంలో పరిష్కరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రతి శాఖల పరంగా ,వారికి చెందిన ప్రతినిధులైన అధికారులు తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, పెండింగ్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా, ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు, అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఏ శాఖ అయినా తమకు సంబంధించిన సమస్యలపై సత్వరమే స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో 6 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే

**- మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి - ముఖ్య అతిథిగా ఎమ్మార్వో విజయలక్ష్మి**




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 6నుంచి సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించడానికి ఫార్మెట్ ప్రకారం నియమ నిబంధనలు వివరించడానికి అధికారులు తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న , సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయం మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో భాగంగా స్కూల్ ఎస్జీటీ టీచర్లకు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పిలకు, అంగన్వాడీ టీచర్లకు, 6 నుండి నిర్వహించబడే సర్వేలో పాటించవలసిన నియమ నిబంధనలను గురించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంఈఓ సత్యనారాయణ , మున్సిపల్ మేనేజర్ రఘు వర్ధన్, రెవెన్యూ ఆర్ఐలు నాగరాజు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయ పత్తి మిల్లులో సీసీఐ ద్వారా

**పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని పూసల్ పాడ్ గ్రామ చౌరస్తా దగ్గర ఉన్న విజయ పత్తి మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గుండె రావు పాటిల్ అనిల్ పాటిల్ సంజీవ్ పాటిల్ విష్ణువర్ధన్ రెడ్డి విజయ్ కుమార్ సచిన్ పాటిల్ సంతోష్ కుమార్ డి.హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com
మంగళవారం
5 నవంబరు 2024

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వినతులను సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత య-ుతంగా పని చేస్తున్నారన్నారు.ఇదే రకంగా గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ..సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు.ప్రతీ వారం వచ్చే వినతులను ... ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.తమ సమస్యల పైన ఎవరిని సంప్రదించాలి... ఏ చట్టం ప్రకారం తమకు న్యాయం జరుగుతుందో తెలియని ప్రజలకి...ప్రతీ నెల చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించి... క్షేత్ర స్థాయిలో వారి సమస్య లు పరిష్కారం అయ్యేలా

## 59 దరఖాస్తులు స్వీకరణ : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



చూడాలన్నారు ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 59 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి- 20 రుణమాఫీ -03, డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి-10, ఇతర సమస్యలు - 26 దరఖాస్తులు ఉన్నాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలి

### తాజా మాజీ సర్పంచ్ ల అరెస్ట్

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: గ్రామాలల్లో అభివృద్దికి ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సర్పంచ్ ల ఫోరం మాజీ మండలాల అద్యక్షులు



శాతరాజుపల్లి ఆంజనేయులు, హంసకేతన్ రెడ్డి లు అన్నారు. సోమవారం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు పోరుబాటకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సిద్దిపేట రూరల్, నారాయణరావు పేట మండలాల మాజీ సర్పంచ్ లను సిద్దిపేట రూరల్ పోలీస్ లు అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ పెండింగ్ బిల్లులను చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు హంసకేతన్ రెడ్డి, శంకర్, దశరథం, రవీందర్, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని ప్రజావాణిలో గ్రామస్తుల వినతి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం గ్రామంలోని సర్వే నెంబర్ ఒకటిని దానికి ఆనుకొని ఉన్న 58నెంబర్ ని సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని జిన్నారం వాసులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.జిన్నారంలోని సర్వే 1లో వున్నా మిషన్ భగీరథ ట్యాంక్, శివాలయం, హెచ్ఎండీఏ భూమిలోకి వెళ్లే రహదారి పక్కనే వున్నా సర్వే నెంబర్ 58 పట్టాదారులు మా భూమి అంటూ ఇటీవల కడీలు పాతడం జరిగింది.ఇది వివాదాస్పదం కాగా నేడు జిన్నారం గ్రామ వాసులు జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజల సమక్షంలో రీసర్వే చేసి వివాదాన్ని పరిష్కారం చేయాలనీ కోరారు. గతంలో మూడు సార్లు సర్వే చేయగా మూడు విధాలుగా వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఆర్డీఓ, పటాన్ చెరు డీఎస్పీ, జిన్నారం తహసీల్దార్, పీఎస్ లో సైతం ఫిర్యాదు చేసినట్టు జిన్నారం వాసులు వెల్లడించారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా బీజేపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ సింహారెడ్డి, మంద రమేష్, కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రెడ్డి,హిందూధర్మ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు ఆనంద్, శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు వున్నారు.

## బాధిత కుటుంబాలకు రైతు బీమా ఎల్ఓసి కాపీలను

### అందజేసిన డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బోగారి సునీత మృతి చెందింది. కాగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతు బీమా రూ.5 లక్షలు ప్రొసీడింగ్ (ఎల్ ఓ సి) కాఫీని బోగారి సునీత ఆమె భర్త తనీష్ కుమార్ అందించగా, అదే గ్రామానికి చెందిన భోగిని అనిత మృతి చెందడంతో భర్త బోయిని కనకయ్యకు రైతు బీమా ద్వారా రూ.5 లక్షల ప్రొసీడింగ్ ( ఎల్ఓసి ) కాఫీని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ రామా గౌడ్, కర్ణాకర్ రెడ్డి, నర్సాగౌడ్, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, అంజాగౌడ్ బాలరాజ్ గౌడ్, రామచంద్ర రెడ్డి, మంద నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లలు అడిగితే అరెస్టులా..!



చిన్నకోడూరు,(సూర్య)మేజర్ న్యూస్: గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే..మాజీ సర్పంచులను అక్రమ అరె-స్టులు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిన్నకోడూరులో వారు

**- మాజీ సర్పంచిల అరెస్ట్ అప్రజాస్వామికం..**

**- ప్రజాపాలనంటే ఇదేనా.. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్**

మాట్లాడుతూ...మాజీ సర్పంచిలు అప్పులు తెచ్చి,ఆస్తులు అమ్మి,భార్యా పిల్లల బంగారం తాకట్టు పెట్టి గ్రామాల్లో స్మశాన వాటికలు,క్రీడాప్రాంగణాలు,డంపింగ్ యార్డులు వంటి అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఏడాదికాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పెండింగ్ బిల్లుల కోసం సీఎం ను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం.. శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు వస్తున్న మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధికోసం ఖర్చు చేసిన డబ్బులు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా?..ప్రజాపాలనంటే ఇదేనా అని ప్రశ్నించారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు పెట్టిన మాజీ సర్పంచిల పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ ముల్కల కనకరాజు, నాయకులు కొండం రవీందర్ రెడ్డి, పంపరి కనకయ్య, రాజశేఖర్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్డింగ్ బిల్లుల కోసం రోడ్డెక్కిన మాజీ సర్పంచులు,ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు బిల్లుల కోసం రెడ్డెక్కరు.అందులో భాగంగా రాయికొడ్ మండల పరిధిలో ఉన్నటువంటి మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేసిన స్థానిక పోలీసులు,గ్రామీణ అభివృద్ధికోసం అప్పులు చేసి పనులను చెపిస్తే ఏళ్లు గడు-స్తున్నా బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం కొంత బిల్లులు ఇచ్చి మిగిలిన బిల్లులు ఏళ్ల తరబడి ఆపడం ద్వారా అప్పులు చేసి పనులు చెపించ్చడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.ఇంకొందరు మాజీ సర్పంచులు నా గ్రామం అభివృద్ధి బాగా చెందాలనే ఉద్యోషముతోనే వారికి ఉన్నటువంటి భూమిని కుదువ పెట్టి అమ్మి మరి పనులను చెపించ్చారు. కా ఇప్పుడివరకు బిల్లులు రాకపోయేసరికి చిక్కుల్లో పడ్డ మాజీ సర్పంచులు,పదవి కాలం ముగిసిన బిల్లులు రాకపోవడం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అంటున్న మాజీ సర్పంచులు, బిల్లుల కోసం మండల కేంద్రం,జిల్లా కేంద్రలో నిరసణ దీక్షలు చెపట్టారు.కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన హామీ రాలేదు దీంతో మాజీ సర్పంచులు అంత ఒక్కసారిగా ఆందోళనకు దిగారు.కొందరు పోలీసుల అరెస్టుల నుండి తప్పించుకొని సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రని ఇవ్వాలని చూశారు.అరెస్టు చెయ్యడనీ తీవ్రంగా ఖండిస్తున్నాం అంటున్న మాజీ సర్పంచులు ఈయొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రవీణ్ కిష్టారెడ్డి, హన్మంతు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల చెంతకు తప్పిపోయిన వ్యక్తి గుర్తించిన మహిళా పోలీస్ సౌజన్య

బెజ్జంకి,సూర్యన్యూస్: మతిస్థిమితం లేక ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండగా మహిళా పోలీస్ సౌజన్య గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చిన సంఘటన మండల కేంద్రంలోని సోమవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన జంగం అజయ్ మతిస్థిమితం కోల్పోయి గత కొద్ది రోజుల క్రితం ఇంటిని వదిలి వెళ్ళాడు.మండల కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో కనిపించడంతో మహిళా పోలీస్ సౌజన్య గమనించి వివరాలు సేకరించారు.కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.పోలీస్ స్టేషన్




ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, కానిస్టేబుల్ అరుణ్ సమక్షంలో అజయ్ ను మహిళా పోలీస్ సౌజన్య కుటుంబ సభ్యులకు అప్పగించారు.అజయ్ కుటుంబ సభ్యులు మహిళా పోలీస్ సౌజన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు తాజా మాజీ సర్పంచ్ లు అరెస్టు

జహీరాబాద్, మేజర్ న్యూస్ : సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట్ర సర్పంచ్ ల జేఏసీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ పోరు బాటకు బయలుదేరుతున్న జహీరాబాద్ మండల తాజా మాజి సర్పంచ్ లను ముందస్తూగానే పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచ్ లు చిన్నా రెడ్డి, విజయ్, అబ్రహం, కరణ్ రాజ్, జగన్ మోహన్,రాజు, శెట్టి రాథోడ్, రమేష్, తుంకుంట రాజు, పర్వేజ్ తదితరులు ఉన్నారు. ఈ సంధర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాట్లాడుతూ గ్రామంలో , గ్రామ ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచ్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం తగదని, పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మెదక్ లో ప్రేమోన్మాది ఘాతుకం యువతి చేతిపై కత్తితో దాడి

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్: ప్రేమించలేదన్న అక్కసుతో ఓ ప్రేమోన్మాది యువతిపై కత్తితో దాడి చేయగా తీవ్రంగా గాయపడిన సంఘటన మెదక్ డిగ్రీ కళాశాల ముందు సోమవారం ఉదయం చోటు చేసుకుంది. చేయి కోసిన యువకుడు అక్కడి నుండి పరారయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. మెదక్ పట్టణ పరిధి అవుసులపల్లికి చెందిన దేవగుప్తల దివ్య కృప మెదక్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ బీఏ ఫస్ట్ ఇయర్ సెకండ్ సెమిస్టరు పరీక్షల సోమవారం మద్యాహ్నం ఉండగా ఉదయం 8:30 గంటల ప్రాంతంలో గేట్ వద్దకు వచ్చింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన హైదరాబాద్ కు చెందిన చైతన్య అనే యువకుడు కాలేజీ గేట్ ముందు దివ్య కృపతో వాగ్వాదానికి దిగాడు. కోపంతో ఆమె చేతిలో నుంచి సెల్ ఫోన్ లాక్కొని నేలకేసి కొట్టాడు. ఆ తరువాత తన వెంట తెచ్చుకున్న కత్తితో దివ్య కృప చేయి కోసి అక్కడి నుంచి పరారయ్యాడు. కుడి చేతి మణికట్టు వద్ద గాయమై తీవ్ర రక్త స్రావమైంది. గాయపడిన య-ువతిని గమనించిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంటనే ఆటోలో



ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు. సమాచారం అందుకున్న టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఏఎస్ఐ రుక్సానా ఆసుపత్రి వద్ద వివరాలు సేకరించారు. వరుసకు అన్న సాతెల్లి దుర్గేష్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపర్చిన యువకుడిని పట్టుకోవడం కోసం ఐడి పార్టీని ఏర్పాటు చేసి హైదరాబాద్ కి పంపినట్లు పోలీసులు తెలిపారు.

# కుల గణన సర్వేలో పేరు చివర యాదవ్ అని చేర్చండి

**విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ విజ్ఞప్తి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వేలో యాదవుల పేరు చివరన "యాదవ్" అని చేర్చాలని తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు డెడికేటెడ్ బీసీ కమిషన్ కు విన్న వించినట్లు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో యాదవులు అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ రాజకీయంగా , ఆర్థికంగా, విద్యా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. యాదవుల జనాభా తక్కువ చూపెడుతూ తీవ్ర అన్యాయానికి గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి కులగణన సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో యాదవ కులస్తుల పేరు చివరన "యాదవ్" అని ఫారం నంబర్ -7 లోని కులం కాలమ్ లో చేర్చడం ద్వారా యాదవుల జనాభా శాస్త్రీయంగా స్పష్టమౌతుందని చెప్పారు. కులగణన కాలమ్ లో "గొల్ల" తదితర ఉప కులాలను చేర్చకుండా "యాదవ్" అని చేర్చడంతో పాటు పేరు చివరన కూడా "యాదవ్" అని రాసేందుకు సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కమిషన్ కు విన్నవించారు. ఈ కార్యక్రమములోవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాసు యాదవ్, అచ్యుత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించిన యుఏఈ యొక్క క్యూటిస్ ఇంటర్నేషనల్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అధునాతన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ మరియు కాస్మెటిక్ ట్రీట్‌మెంట్లలో యుఎఈ యొక్క ప్రీమియర్ బ్రాండ్ అయిన క్యూటిస్ ఇంటర్నేషనల్, ఇప్పుడు హైదరాబాదులో తమ కార్యకలాపాలను విస్తరించింది. నాణ్యమైన సంరక్షణ మరియు అధునాతన పరిష్కారాలను అందించడానికి పేరెన్నికగన్న క్యూటిస్ తమ చికిత్సలను ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తుంది. గ్రూప్ వ్యవస్థాపకుడు %�d% ఛైర్మన్ డాక్టర్ షాజిర్ మాచించేరీ 2030 నాటికి జిసిసి , భారతదేశంలో అగ్రశ్రేణి ప్లేయర్‌లలో ఒకటిగా తమ సంస్థను నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తూ తమ కార్యకలాపాలను హైదరాబాద్ కు విస్తరించారు. ఈ యూనిట్ తమ వృద్ధిలో పెద్ద పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కె జయన్ వైస్ ఛైర్మన్ %�d% సీఈఓ , వివిధ అంశాలలో సౌందర్య సంరక్షణను సరసమైనదిగా చేయడానికి దాని కార్యాచరణ పద్ధతిని, విస్తరణ ప్రణాళికను వివరించారు.అంతర్గత నాణ్యతా ప్రమాణాలు, రోగి భద్రత మరియు ప్రక్రియ యొక్క పరిపూర్ణతను అందించే గ్రూప్ లక్ష్యాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ గౌరీ శంకర్ పేర్కొన్నారు.క్యూటిస్ ఇంటర్నేషనల్ కాస్మెటిక్ క్లినిక్ అనేది భారతదేశం మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ఉత్తమ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ మరియు స్కిన్ క్లినిక్‌లలో ఒకటి, జుట్టు మరియు చర్మ సమస్యలతో బాధపడుతున్న ఎవరికైనా సరసమైన ధరలలో ఉత్తమ చికిత్సను అందిస్తుంది. క్యూటిస్ ఇంటర్నేషనల్ కాస్మెటిక్ క్లినిక్ యుకె , దుబాయ్, షార్జా, మస్కట్ మరియు భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో శాఖలను కలిగి ఉంది. నేడు, క్యూటిస్ ఇంటర్నేషనల్ కాస్మెటిక్ క్లినిక్ యొక్క నాణ్యతను 100000 కంటే ఎక్కువ మంది సంతృప్తి చెందిన కస్టమర్‌లు వేడుక జరుపుకుంటున్నారు.

# రీబ్రాండ్, గ్లోబల్ విస్తరణను ప్రారంభించిన పోసిడెక్స్ టెక్నాలజీస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో కస్టమర్ మాస్టర్ డేటా మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ ప్రముఖ ప్రొవైడర్ పోసిడెక్స్ టెక్నాలజీస్ ప్రై.లి. వ్యూహాత్మక రీబ్రాండ్‌ను ఆవిష్కరించడంతో పాటు ప్రపంచ విస్తరణకు సంబంధించి తన ప్రణాళికలను ప్రకటించింది. కొత్త లోగోనుపీవీ సింధు ఆవిష్కరించారు. పరిశ్రమ ప్రము ఖులు, పోసిడెక్స్ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ, "సంస్థ అందించే పరిష్కారాలు, ఉత్పత్తుల గురించి నాకు వివ రించారు. అవి ప్రజలను ఎంత ప్రభావవంతంగా ప్రభావితం చేస్తాయో చూడటం మనసును కదిలించింది. తెర వెనుక, తరచుగా ప్రజలు కూడా గుర్తించని విధంగా వారి రోజువారీ జీవితాన్ని పోసిడెక్స్ సులభతరం చేస్తోం ది. వ్యక్తిగత డేటాను భద్రపరచడం, కచ్చితమైన కస్టమర్ ఇన్ సైట్స్ ను అందించడం లేదా వ్యాపార సంస్థలు తమ కొనుగోలుదారులను మెరుగ్గా అర్థం చేసుకోవడంలో సహాయపడటం వంటివి...ఇలా ఏది చేసినా, ఈ సాంకేతికత బయటకు కనిపించకపోయినప్పటికీ అది ప్రజల, వ్యాపార సంస్థల రోజువారీ చర్యలలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది" అని అన్నారు.రెండు దశాబ్దాలుగా పోసిడెక్స్ బ్యాంకింగ్, బీమా, కన్స్యూమర్ ఫైనాన్స్, హౌసింగ్ ఫైనాన్స్, రిటైల్, క్యాపిటల్ మార్కెట్లు, ప్రభుత్వం వంటి రంగాలలో అనేక ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా 60కి పైగా ప్రధాన సంస్థలకు సాధికారికత అందించింది. పోసిడెక్స్ అధునాతన కస్టమర్ డేటా మేనేజ్‌మెంట్ మరియు నిజ-సమయ సంద ర్భోచిత అంతర్దృష్టులు క్లయింట్‌లు అధిక పోటీ వాతావరణంలో వృద్ధి చెందడానికి వీలు కల్పించాయి.పోసిడెక్స్ ప్రస్తుతం భారతదేశంలోని 9 అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్‌లలో 7 బ్యాంక్ లకు, ప్రముఖ 15 ఎన్ బీఎఫ్ సీ లలో 9 సంస్థలకు, దేశంలోని రెండవ-అతిపెద్ద రిటైలర్ కు, అతిపెద్ద డిపాజిటరీకి, అనేక ప్రభుత్వ విభాగా లకు మద్దతునివ్వడం భారతదేశంలో ఈ సంస్థ నాయకత్వాన్ని చాటిచెబుతుంది. కచ్చితమైన, కొలవదగిన నిజ-సమయ అంతర్దృష్టులతో పోసిడెక్స్ భారతదేశంలోని అత్యంత కీలక రంగాల్లో కీలక సంస్థల నమ్మ కాన్ని సంపాదించుకుంది.ఈ విజయం ఆధారంగా, పోసిడెక్స్ ఉత్తర అమెరికా, పశ్చిమాసియా, ఏపీఏసీ ప్రాంతంలో విస్తరిస్తోంది. అమెరికా, దుబాయ్, సింగపూర్, థాయిలాండ్, ఫిలిప్పీన్స్‌లో క్రియాశీల వృద్ధి జరుగుతోంది. కంపెనీ తన ప్రపంచ స్థాయిని విస్తృతం చేస్తున్నందున ఈ కొత్త బ్రాండ్ గుర్తింపు పోసిడెక్స్ పరిణామాన్ని మరియు నిజ-సమయ, 360-డిగ్రీ కస్టమర్ అంతర్దృష్టులను అందించడంలో కొనసాగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ వ్యూహా త్మక రీబ్రాండ్ అనేది సంస్థ నిరూపిత పరిష్కారాలను అధిక-వృద్ధి అంతర్జాతీయ మార్కెట్‌లకు తీసు కువెళ్ల డం, కస్టమర్ డేటా మేనేజ్‌మెంట్, టెక్నాలజీ విను త్నతలో అగ్రగామిగా తన స్థానాన్ని బలోపేతం చేయ డం అనే పోసిడెక్స్ లక్ష్యంతో అనుగుణ్యం చేయబడింది.పోసిడెక్స్ టెక్నాలజీస్ సహ వ్యవస్థాపకులు, సీఈఓ కె. వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సంక్లిష్ట మైన డేటా సవాళ్లను, డిమాండ్‌లను నిర్వహించడంలో మా అపారమైన అనుభవాన్ని ఉన్నత స్థాయికి తీ సుకెళ్లడంలో, అవకాశాలు లభిస్తున్న సరైన సమయంలో కఠినమైన డేటా గోప్యతా చట్టాలు, క్రాస్ బోర్డర్ డేటా ఆంక్షలకు అనుగుణంగా మా ఉత్పత్తుల పటిష్ట సూట్‌తో ప్రపంచ మార్కెట్ కు వెళ్లడానికి నేను సంతో షిస్తున్నాను, గర్వపడుతున్నాను. మా డేటా సెక్యూర్, క్లౌడ్ ఉత్పత్తులు అంతర్జాతీయ సంస్థలు ఎదుర్కొనే అవకాశం ఉన్న డేటా సవాళ్లకు సరైన విధంగా సరిపోతాయి" అని అన్నారు.పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దత్తా గొరవెల్లి మాట్లాడుతూ, "మా కొత్త బ్రాండ్ ఐడెంటిటీ కేవలం దృశ్యపరమైన మార్పు మాత్రమే కాదు- ఇది పోసిడెక్స్ ఆవిష్కరణలను ప్రపంచ స్థాయికి తీసుకురావడానికి మా సంసిద్ధతను సూచిస్తుంది" అని అన్నారు.

## కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ పాండుగౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, వెంకట్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టిగౌడ్, పద్మయ్య, గణేష్, సతీష్, నాగరాజు, ప్రేమ్ చంద్, సతీష్ గౌడ్, రాజు, సుమిత, పాల్గొన్నారు.

### డివిజన్ అభివృద్ధిలో కాలనీవాసులు భాగస్వాములు కావాలి : కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాలనీవాసుల భాగస్వామ్యంతోనే డివిజన్ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవుతాయని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయలతో చేపడుతున్న %V%రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. హనుమాన్ నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ,హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,గంధం శ్రీనివాస్ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పివి రావు సతీమణి పార్వతి నిన్న రాత్రి స్వర్గస్తులైనారు. వారి కుటుంబాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు , మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, రాజేష్ రాయ్, పాతూరి గోపి తిరుపతి రావు, రంగమోహన్, నాగేశ్వరావు పరామర్శించారు.



తెలంగాణ ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయితీ సర్పంచులు వారు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లు లు వెంటనే చెల్లించాలని సోమవారం వారు తలపెట్టిన కార్యక్రమం చలో హైదరాబాద్ కార్యక్రమంలో లో భాగంగా మాజీ మంత్రి, శాసనసభ్యులు హరీష్ రావు ను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి తిరుమలగిరి పి.. ఎస్ కు తరలించిన క్రమంలో అరెస్ట్ ను ఖండిస్తూ వారికి మద్దతుగా ఆల్వాల్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి.

ఇటీవల కొత్తగా తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గా నియమించబడిన బి. ఆర్. నాయుడు ని కలిసి సన్మానించిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయ కులు బరిగెల జ్ఞానేశ్వర్ .పులి రామ్, డీసీపీ సత్యనా రాయణ, కొండ శ్రీనివాస్ తదితరులు నాయుడు ని సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి - రైస్ మిల్లర్స్ అండర్ టేకింగ్ త్వరితగతిన అందజేయాలి.**

**- కొనుగోలు సమస్యలతోలి లిరైతులెవరు రోడ్లమీదకు రావద్దు : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహా**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు, మిల్లర్స్ అండర్ టేకింగ్, డిఫాల్ట్ మిల్లుల సమస్యలు సమస్యలపై అధికారులతో సమీక్షించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహసోమవారం ధాన్యం కొనుగోలు సమస్యలపై జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో సంబంధిత అధికారులతో మంత్రివర్యులు సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు కొనుగోలు సమస్యలతో ఎటువంటి ఇబ్బందులు పడకూడదని రైస్ మిల్లర్స్ అండర్ టేకింగ్ త్వరితగతిన సబ్మిట్ చేసి ధాన్యం దిగుమతి చేసుకోవాలని, తెలిపారు. లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం మన జిల్లాలో దిగుమతి సాధ్యం కాదు కాబట్టి బయట జిల్లాలకు పంపించేలా అధికారులు మంత్రివర్యులు దృష్టికి తీసుకుపోగా సంబంధిత కమిషనర్ తో సంప్రదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు డిఫాల్ట్ మిల్లులకు సంబంధించి , అన్ ఫాల్ట్ బియ్యం పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని 25% బ్యాంకు గ్యారంటీ ఇప్పించాలని, మంత్రివర్యులకు ఈ సమావేశంలో మిల్లర్లు వినతి పత్రం సమర్పించారు. మంత్రివర్యులు 10% బ్యాంకు గ్యారంటీ ఇచ్చేలా సంబంధిత నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్కు మంత్రివర్యులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారులు, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డీఎస్ఓ సురేష్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు సోమవారం కంగ్టి మండలనికి చెందిన మొత్తం లబ్ధిదారులు 14 మరియు మానూర్ మండలానికి మొత్తం లబ్ధిదారులు11నగాల్ గిద్ద మండలానికి చెందిన మొత్తంలో లబ్ధిదారులు 54 మరియుమండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొత్తం 79 చెక్కులను సీఎంఆర్ మొత్తం16 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు,గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు ప్రతి ఒక్కరికి మా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బొజీ రెడ్డి రమేష్ చౌహాన్ తాజా మాజీ సర్పంచ్ లు వినోద్ పాటిల్ గుండె రావు పాటిల్ ప్రభాకర్ రెడ్డి ఆనీల్ పాటిల్ అంజి రెడ్డి దొండే రావు పాటిల్ పందరి నాథ్ మాజీ ఎంపిటిసి లు యాదవ్ రెడ్డి జ్ఞానేశ్వర్ పాటిల్ పల్లవి పరశురాం,మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,కే.అఖిలేష్ రెడ్డి,ఆకాశ్ రావు పాటిల్, కురుమ రాజు, సంతోష్ కుమార్, బి.హనుమంతు, కూర్తే శ్రీనివాస్ రెడ్డి, దేవదాస్ ఎస్సీ సెల్ నాయకులు తదితర మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్య



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ శివారులోని నారాయణ కళాశాల లో ఇంటర్ విద్యార్థిని బాలబోయిన వైష్ణవి (16) ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. సిఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా ఇన్నోవోలు మండలం గరిమెళ్ళ పల్లి గ్రామానికి చెందిన బాల బోయిన పరుశురాం కూతురు వైష్ణవి స్థానిక నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కళాశాలలోని తన రూమ్ నెంబర్ 315లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకుంది.గమనించిన పాఠశాల యజమాన్యం వెంటనే విద్యార్థిని సమీపంలోని ఎస్ ఎల్ జి ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న బొల్లారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

బెజ్జంకి,సూర్యన్యూస్: పెండింగ్ బిల్లులు చెల్లించాలని తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి తరలివెళ్లకుండా మండలంలో అయా గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. అప్పులు చేసి గ్రామాలాభివృద్ధికి పనులు చేపట్టి పూర్తి చేశామని. అభివృద్ధికి పాటుపడితే అప్పుల్లో కూరుకుపోయామని పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు. మాజీ సర్పంచులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి,పెంటమీది శ్రీనివాస్,టేకు తిరుపతి,రావుల మొండయ్య తదితరులను ముందస్తు అరెస్ట్ చేశారు.




# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేట మండల పరిధిలోని నార్ల పూర్ గ్రామంలో సోమవారం ఏకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు,కు డప్పు చప్పులు పోతరాజు నృత్యాల ప్రదర్శన మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగావరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ అందజేస్తామన్నారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసేటువంటి కొనుగోలు కేంద్రాల వద్దనే వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రభాత రావు,రమేష్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,పంజా మహేందర్,దాత్రిక మారుతి,నసీరుద్దీన్,రవీందర్ రెడ్డి,కొమ్మట సత్యనారాయణ,నాగరాజు, మహేష్,మ్యాదరిరాజు,నరసింహారెడ్డి,చంద్రారెడ్డి, రామచంద్రం, ఎమ్మార్వో సీనియర్అసిస్టెంట్ పి రమేష్,ఏపీఎం రాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన కుటుంబ సర్వే పై టీచర్లకు అవగాహన



రామాయంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కులగణన,సమగ్ర కుటుంబ సర్వే పై టీచర్లకుఅవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో కుటుంబ సర్వే వివరాలను సేకరించాలని ఆదేశించారని. ఇట్టి కార్యక్రమం పై టీచర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ సర్వే నవంబర్ 6 నుండి 18 తారీకు వరకు కొనసాగుతుందని. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సర్వేలో ప్రతి ఒక కుటుంబ సభ్యుడి ఆధార్ కార్డు,రేషన్ కార్డ్,పట్టా పాసుబుక్, వివరాలను అధికారులకు తెలపాలని అలాగే వచ్చిన అధికారులకు మీ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తెలియజేయాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా కుటుంబ యాజమానులకు ఇబ్బంది కలగకుండా సానుకూలంగా సర్వే నిర్వహించాలని టీచర్లకు సూచించారు. కుటుంబ దరఖాస్తు వివరాలు సేకరించేటప్పుడు తప్పిదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,ఎంపీఓప్రవీణ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,ఆర్ఐ ప్రీతి,ఎంపిడివో జూనియర్ అసిస్టెంట్ వినయ్,ఆయా గ్రామాల కార్యదర్శిలు వెంకట నరసింహారెడ్డి,ప్రశాంత్ గౌడ్,నర్సింలు,గీతాంజలి, చంద్రహాస్,భాగ్యలక్ష్మి, యాదవలక్ష్మి, నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి మండల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం

**ప్రజావాణిలో మార్పులు చేర్పులు తహసీల్దార్ శ్రీనివాస్**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, సోమవారం నాడు ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల,మేరకు ప్రతి సోమవారం మండల కేంద్రంలోనే ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించ బడుతుందని అన్నారు. ఈ యొక్క అవకాశన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు . ఈయొక్క కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ విజయకుమార్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రభాకర్, రాంచందర్,ధరణి ఆపరేటర్ లు సంపత్, సుధాకర్, మరియు రెవిన్యూ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.